## క్లుప్తంగా

### విద్యార్థులకు గన్‌షూట్ థెరపీ



గన్ షూట్‌పై అవగాహన కల్పిస్తున్న ధనుష్

శ్రీకాళహస్తి: ఆత్మరక్షణే ధ్యేయంగా విద్యార్థులకు గన్‌షూట్ థెరపీ నిర్వహించారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం రాష్ట్ర స్పోర్ట్స్ ఫిజికల్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిర్ గన్ షూటింగ్ ఉపయోగించడం, గురిపై ఏకాగ్రత అంశాలపై మాస్టర్ ధనుష్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎయిర్‌గన్ షూటింగ్ కలిగే లాభాలను వివరించారు. పాఠశాల హెచ్‌ఎం మంగిరెడ్డి, గౌతమ్, సురేష్, సతీష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలకు వంట సామగ్రి



సత్యవేడు: శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ పరిశ్రమ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత చర్యల్లో భాగంగా సత్యవేడులోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలకు వంట పాత్రలు వితరణగా అందజేశారు. ఆదివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రూ.లక్ష విలువ చేసే వంట పాత్రలను, పిండి మిషన్లను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు దండపాణికి అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు మల్లీశ్వరన్, మహేష్, సాయికృష్ణశ్రీ, లక్ష్మీ, శ్రీసిటీ ప్రతినిధులు వై.రమేష్, సురేంద్రకుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రచారంలో టీడీపీ బరితెగింపు



కోడ్ ఉల్లంఘించి ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీ

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల కోడ్ నిబంధనలను టీడీపీ నాయకులు ఉల్లంఘిస్తున్నారు. తొట్టంబేడు మండలంలోని జ్ఞానమ్మకండ్రిగ, కొత్తకండ్రిగలో టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి భార్య రిషితారెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎక్కడైనా ఒకటి అర మరచిపోయి.. ముసుగులు వేయని వైఎస్సార్ సీపీ పోస్టర్లు ఉంటే పచ్చపత్రికల్లో టీడీపీ నాయకులు నానా యాగీ చేస్తున్నారు. ఆ పార్టీ నాయకులు మాత్రం బరితెగించినా పచ్చ పత్రికలకు కనిపించడం లేదు. టీడీపీ ప్రచారం చేసే గ్రామాల్లో 50కి పైగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లి వెంటనే తొలగించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

# మళ్లీ గెలిపిస్తే.. మరింత అభివృద్ధి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, మేము సిద్ధం అంటున్న మహిళలు

- శ్రీకాళహస్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- నాలుగున్నరేళ్లు మీకు అండగా నిలిచా
- మేం సిద్ధం- మా బూత్ సిద్ధం'లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: 'శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30ఏళ్ల పాటు పాలించినవారు ప్రజల బాగోగులను గాలికొదిలేస్తే, తాను ప్రజల అభిమానంతో గెలిచి నాలుగన్నరేళ్లలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధికి కృషి చేశాను.. మరోసారి ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధికి కృషి చేస్తా.. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా' అని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రేణిగుంట పార్టీ కార్యాలయం సమీపంలో జరిగిన మండల స్థాయి 'మేము సిద్ధం – మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ప్రజల్లోనే ఉంటూ 30 ఏళ్ల అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసి చూపించానని తెలిపారు. తాను 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినా, ప్రజల్లోనూ ఉంటూ వాళ్ల కష్టసుఖాల్లో భాగమయ్యాయనని గుర్తు చేశారు. 2019లో నియోజకవర్గ ప్రజల అభిమానంతో గెలిచి, అందరికీ అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం అని వచ్చినా తీర్చుతూ అన్ని వర్గాలవారి అభిమానాన్ని చూరగొన్నానని తెలిపారు. 30ఏళ్లు పాలించిన వారు కరోనా వంటి క్లిష్టపరిస్థితుల్లో పక్కరాష్ట్రంలో దాక్కున్నారని, తాను నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు కనుక్కుంటూ వారికి ఆస్పత్రులలో చేర్పి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేశానని గుర్తు చేశారు. ప్రజలందరికీ నిత్యావసర సరుకులు, చికెన్, గుడ్లు, సీ-విటమిన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేశామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఏనాడూ దుర్వినియోగం చేయలేదన్నారు. పార్టీ శ్రేణులు గ్రామ,గ్రామాల్లో నాలుగున్నరేళ్లగా మనం చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని వివరించి రానున్న ఎన్నికల్లో వారి మద్దతు కోరాలన్నారు. ఎన్నికలకు ముందు బొజ్జల కుటుంబం ప్రజలకు మభ్యపెట్టేందుకు వీధి నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో ఓడిపోగానే, మళ్లీ టీడీపీ కార్యకర్తలను గాలికొదిలేసి వారంతా సిమ్‌లు స్వర్ణముఖీ నదిలో పడేసి హైదరాబాద్‌కు వెళ్లిపోవడం ఖాయమని విమర్శించారు.

**జగనన్నతోనే సంక్షేమం**

రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమం పార్టీలకతీతంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సాగిందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబు 400 హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను నిట్టనిలువునా ముంచారని ఆరోపించారు. జన్మభూమి కమిటీల కనుసన్నల్లో సామన్యులు పథకాలు అందక నానా అవస్థలు పడ్డారని తెలిపారు. జగనన్న మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చారని, పేదల కన్నీళ్లను తుడిచి డీబీటీ రూపంలో ఆదుకున్నారన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల రూపురేఖలే మారిపోయాయని, గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణం దిశగా జగనన్న అడుగు లు వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు పలికి రికార్డుస్థాయి మెజారిటీతో తనను గెలిపిస్తే, మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జి వెంకటనారాయణరెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు టి.సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రసూల్, కోఆప్షన్ సభ్యుడు హసన్, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జాన్‌బాబు, ఖదీర్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, రఫీవుల్లా, సుందరమూర్తి, ఎంజీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





హాజరైన పార్టీ శ్రేణులు

# జగనన్నతోనే సంక్షేమ పాలన



పథకాల లబ్ధిని వివరిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం, తంగేళ్లపాళెం క్రాస్, గౌడమాల గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలుకరించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు ఎన్ని పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు వజ్రాయుధమైన తమ ఓటు ద్వారా వారి ఎత్తులను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ గెరటారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మణినాయుడు, నాయకులు కోవి చంద్రయ్యనాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, భక్తవత్సలం, శివారెడ్డి, మాతయ్య, చంద్ర, శ్రీనివాసులు, సురేష్, సునీత, భూలక్ష్మి, గంగాధర్, వేమాలయ్య, శంకరయ్య, రమణయ్య, శేఖర్, సుబ్రమణ్యం, వెంకటయ్య, కాళయ్య, బాలు, మణి, వెంకయ్య, బత్తెయ్య, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేము సిద్ధం మా మండలం సిద్ధం



మేము సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జొన్నలగోపాల్‌రెడ్డి, గురునాథం, గురవయ్య, కోటేశ్వరరావు, ప్రసాద్‌పాల్, జయచంద్రనాయుడు, ఎంపీటీసీ సభ్యులు రవి ఆధ్వర్యంలో ఆదివారం 'మేము సిద్ధం మా మండలం సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో యూత్ నాయకులు పాల్గొని గ్రామంలో సిద్ధం కరపత్రాలతో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించి, గెలిపించాలని కోరారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అవినీతి రాజ్యమేలిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు కారణి వేంకటేష్, మునిరాజా, హేమంత్, కత్తిశివ, మనోహర్, ఆనంద్, రాజశేఖర్, మధు, భాస్కర్, అశోక్, శ్యామ్, రాజేష్, హరీష్, శివ, మహేంద్ర పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ మహోత్సవం



అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దంపతులు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం చేమూరులో శ్రీపాండురంగస్వామి అగ్నిగుండ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీవాణిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండానికి ప్రదక్షిణలు చేసి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పాండురంగ స్వామి సర్వశుభాలు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, గురవారెడ్డి, సంజీవరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చలపతి, విజయ్, సుబ్బు, మురళి, చంద్ర, కోటేశ్వర్‌రెడ్డి, అంకయ్య, వేమాలయ్య, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

### 28న చందనాలంకరణ

రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహాస్వామి మూలమూర్తి 28వ తేదీన చందనాలంకరణలో దర్శనమివ్వనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. గురువారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి కావడంతో ఉదయం 4గంటలకు సుప్రభాతం, 9 గంటలకు శాంతిహోమం, 10గంటలకు కల్యాణం, రాత్రి 7 గంటలకు బంగారు గరుడసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బలిజ భవన్ నిర్మాణమే లక్ష్యం



అంజూరు శ్రీనివాసులును సన్మానిస్తున్న నేతలు

శ్రీకాళహస్తి: పట్టణంలో బలిజ భవన్ నిర్మాణమే బలిజ కులస్తుల ఏకైక లక్ష్యమని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణంలోని కైకాల మండపంలో శ్రీకృష్ణదేవరాయల బలిజ సంక్షేమ సంఘం మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో బలిజ కులస్తుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఉన్నారని, అందరి కోసం కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపం ,విద్యార్థుల కోసం వసతి గృహాలు అవసరమన్నారు. వీటి సాధనకు తన వంతు సహకారం అందిస్తానని శ్రీనివాసులు తెలిపారు. నాయకులు ఉప్పు కృష్ణయ్య, కంఠా ఉదయ్, గాజుల సత్యనారాయణ, స్వర్ణమూర్తి, పగడాల రాజు, కోలా వెంకటేశ్వరరావు, పూడి రవి, అంజూరు రాజా, సిద్దుల గారి మురళి, రవి, వేణు, నాని, కొట్టే నరేష్, గోపాల్, నరసింహులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

### మహాకుంభాభిషేకం ప్రారంభం



స్వామి,అమ్మవార్ల గ్రామోత్సవం

వరదయ్యపాళెం: మండలంలోని సీఎల్ఎన్ పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మహాకుంభాభిషేక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పుణ్యాహవచనం, ఆలయ శుద్ధి, సుదర్శన హోమం, పూర్ణాహుతి, యాగశాల ప్రవేశం, వాస్తు హోమం, అంకురార్పణ, కలశ స్థాపన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది.

# సమష్టి కృషితో క్షయ రహిత సమాజం



దాసుకుప్పం పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ మురళీకృష్ణ, సిబ్బంది

సత్యవేడు: క్షయ రహిత సమాజ స్థాపనకు సమష్టి కృషి అవసరమని దాసుకుప్పం పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ఆదివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా నిక్షయ మిత్ర పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షయ నివారణకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ అనుమానితులను దగ్గరలోని పీహెచ్‌సీకి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలు ఉచిత చికిత్స అందిస్తున్నామన్నారు. డాట్స్ కేంద్రం ద్వారా వైద్యసేవలు పొంది టీబీ నుంచి విముక్తి పొందిన వ్యక్తులతో అనుభవాలు చెప్పించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు తామంతా కలసి పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రమణ్యం, సూపర్ వైజర్ నాగజ్యోతి సిబ్బంది భార్గవి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

**అవగాహన కలిగి ఉండాలి**

సత్యవేడు: క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని, సకాలంలో వ్యాధిని గుర్తించి మందులు వాడితే నివారణ సాధ్యమవుతుందని సత్యవేడు కమ్యూనిటీ వైద్యశాల డాక్టర్ మానస అన్నారు. ఆదివారం వైద్య సిబ్బంది క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం వస్తే క్షయ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటపట్టడం , కఫంలో రక్తపు చారలు కనిపిస్తుంటే టీబీ రావడానికి అవకాశం ఉందని డాక్టర్ తెలిపారు. క్షయను కఫం, ఎక్సరే ద్వారా నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ పరీక్షలు ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేస్తారని చెప్పారు. టీబీ సోకిన వ్యక్తికి ఆర్నెల్ల పాటు ఉచిత మందులు రోగికి ఇంటి వద్దనే ఆశా కార్యకర్తల ద్వారా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ అనూష, ఎల్‌టి ప్రకాశ్, ఏఎన్ఎం మేరి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ప్రభుత్వాస్పత్రి సిబ్బంది

**క్షయ వ్యాధిపై ర్యాలీ**

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి సిబ్బంది ఆదివారం క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించి, క్షయ వ్యాధిని నిర్మూలిస్తామని వైద్యాధికారి దివాకర్, ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేస్తుందని, మందులను సక్రమంగా వాడితే టీబీ జబ్బు నయం అవుతుందన్నారు. టీబీ, క్షయ జబ్బులు అంటువ్యాధులని, వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. టీబీ జబ్బు నిర్ధారణ కోసం ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా గల్లా పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ వేంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**క్షయవ్యాధిని తరిమికొడదాం**

శ్రీకాళహస్తి: క్షయవ్యాధిని తరిమికొడుదామని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాస్పత్రి వైద్యసిబ్బంది, జ్ఞానప్రసూనాంబిక నర్సింగ్ విద్యార్థినులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. టీబీ విభాగం సూపర్‌వైజర్ రామకృష్ణయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గణపతి, జ్ఞానప్రసూనాంబిక కళాశాల ప్రిన్సిపల్ లత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రమీలమ్మ క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు.





సత్యవేడులో టీబీపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మానస, బుచ్చినాయుడుకండ్రిగలో ర్యాలీ చేసి, ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్యాధికారి దివాకర్

# బెడిసి కొడుతున్న బొజ్జల జిమ్మిక్కులు

- పార్టీ బలం పెంచుకునేందుకు తాయిలాలతో నానా పాట్లు





సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరుతున్న తేజ, సాయంత్రం పవిత్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి..

శ్రీకాళహస్తి: టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి చేస్తున్న ఎన్నికల జిమ్మిక్కులు బెడిసి కొడుతుండడంతో ఆపార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. ఎన్నికల ఐదు నెలల ముందు వచ్చి శ్రీకాళహస్తికి వచ్చి ఏదో జరిగిపోతోందటూ వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలోకి పెద్దసంఖ్యలో వచ్చేస్తున్నారంటూ సోషల్ మీడియా, పచ్చ మీడియాలో డబ్బా కొట్టుకునేందుకు కనబడిన వారికి కండువా కప్పి తమ పార్టీలో చేరారని ఢంకా బజాయించుకుంటున్నారు. తాయిలాలు, ప్రలోభాలకు గురి చేసి పార్టీలో చేర్చుకునేందుకు అనేక ఎత్తులు వేస్తున్నారు. ఒక సర్పంచ్ కూడా మద్దతు లేని సుధీర్‌రెడ్డి తమ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వెళ్లిన వారిని తెచ్చుకునేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నాడు. ఇదే సమయంలో టీడీపీలో చేరిన వారు వెంటనే పార్టీకి గుడ్ చెబుతున్నారు. తాజాగా వైఎస్సార్ సీపీ కార్యక్రమాల్లో ఏనాడు పాల్గొనని కార్యకర్త లక్ష్మనేని మధును టీడీపీలో చేర్చుకునేందుకు నానా హంగామా చేశారు. బీజేపీ, జనసేన వ్యతిరేకతపై వస్తున్న వార్తల దృష్టిని మళ్లించేందుకు ఆదివారం బిరియానీ, రూ.300 పెట్టి జనాలను తోలి నానా హంగామా చేసి ఐదువేల మందికి పైగా పార్టీలో చేరారని పచ్చమీడియా, సోషల్ మీడియాలో ఊదరగొట్టారు. ర్యాలీలో ప్రజలను కిలోమీటరు అని చెప్పి తీసుకువచ్చి వారికి ఐదారు కిలోమీటర్లకు పైగా తిప్పడంతో మహిళలు తిట్టుకుంటూ వెనుదిరిగారు. పార్టీ కార్యాలయంలో టీడీపీలో చేరిన 4గంటలకే వైఎస్సార్ సీపీకి చెందిన తేజా మళ్లీ సాయంత్రం బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో సొంతగూటికి వచ్చాడు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంలో హైప్ చేసేందుకు డబ్బులతో మభ్య పెట్టి పలువురిని పార్టీలో చేర్చుకుంటున్నారని, ఈ విధానం నచ్చక తాను మళ్లీ వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు.

# ఎన్వీసీసీ క్రికెట్ విజేత నింద్ర జట్టు



విజేతకు చాంపియన్ ట్రోఫీ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

నాగలాపురం: మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్వీసీసీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నింద్ర మండలానికి చెందిన ఫ్రెండ్స్ లెవన్ జట్టు సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది జనవరి 13 నుంచి మొదలైన ఎన్వీసీసీ క్రికెట్ టోర్నమెంట్‌లో 30 జట్లు పాల్గొన్నట్లు టోర్నమెంట్ నిర్వాహకుడు కెప్టెన్ దేశప్పన్ తెలిపారు. నింద్రకు చెందిన ఫ్రెండ్స్ లెవన్, నాగలాపురానికి చెందిన ఏబీకే ఎన్వీసీసీ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ జట్ల మధ్య ఆదివారం నిర్వహించిన మ్యాచ్‌లో ఫ్రెండ్స్ లెవన్ విజయం సాధించగా ఏబీకే ఎన్వీసీసీ రన్నర్స్‌గా నిలిచారు. బహుమతుల ప్రదానోత్సవానికి వైఎస్సార్‌సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రూ. 30 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15వేలు, చాంపియన్ ట్రోఫీలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, ఎంపీపీ సింధు శ్యామ్, స్థానిక సర్పంచ్ చిన్నదొరై, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జేబీఆర్ మునిరత్నం, వైఎస్సార్‌సీపీ నాయకుడు సూరజ్ ఆనంద్, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్ పాల్గొన్నారు.

### టీడీపీ మాయమాటలు నమ్మొద్దు



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వరదయ్యపాళెం: సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీ ప్రచారం చేస్తున్న అబద్ధపు హామీలను నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వల్ రెడ్డి సూచించారు. ఆయన బత్తలవల్లం పంచాయతీ పరిధిలోని వితయ్యపాళెం, రాచకండ్రిగ గ్రామాల్లో ఆదివారం నేను సిద్ధం ..మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పేద ప్రజల కోసం చేపట్టిన నవరత్నాల పథకాల గురించి వివరించారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెంగయ్య, పార్టీ నాయకులు వెంకటకృష్ణయ్య, గజేంద్ర, రమేష్, కిషోర్, చంద్రబాబు, మునస్వామి, భాస్కర్ పాల్గొన్నారు.